జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, ఏప్రిల్ 15, 2024 పేజీలు : 09

# రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి



**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో వారి ప్రావిణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని మిగతా 2లో..

## అంబేద్కర్‌కు ఘన నివాళి

**కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు హాజరు**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి ఆదివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, మిగతా 2లో..



## పదేళ్ళ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బీజేపీ, బీఆర్ఎస్

### బిజెపి ప్రభుత్వ హయాంలో అమలుకాని తెలంగాణ విభజన హామీలు

- ఎస్ఐడిపి కింద నిధులస్తే స్తానిక ఎంపీ ఒక్క రూపాయి తేలేదు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ నిరసన దీక్ష

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): 10 సంవత్సరాలు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా పొన్నం ప్రభాకర్ మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ గ్యారంటీల గురించి అడుగుతున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయిందని, మరి 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు నెరవేర్చని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేఖంగా దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. బిజెపి వారు అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి, 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి జమ చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. దేశంలో రైతులకు పెన్షన్ ఇస్తామన్నారని, రైతులకు సంబంధించి నల్ల చట్టాలను తీసుకువస్తానని చెప్పి ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష చేస్తే 1000 మంది రైతులు చనిపోతే స్పందించని మిగతా 2లో..

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి

**నివాళులర్పించిన కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అనురాగ్ జయంతి మిగతా 2లో..

## కమలంలో ముసలం

- ఎంత పని చేసినా గుర్తింపు లేదని కార్యకర్తల ఆవేదన
- మండల నాయకత్వంపై గుర్రు
- లీడర్ లేకున్న... ధీమాలో క్యాడర్
- జనాకర్షణ గల నాయకుని కోసం కార్యకర్తల ఎదురుచూపు



కొడిమ్యాల, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు త్వరలో జరగనున్న ఎన్నికల హడవిడిలో ఉంటే కొడిమ్యాల మండలంలో మాత్రం కమలం పార్టీలో గత కొద్ది రోజులుగా ముసలం చెలరేగినట్లుగా ఆ పార్టీ కార్యకర్తల మాటల్లో వ్యక్తమవుతున్నాయి. బీజేపీ పార్టీ కార్యకర్త అంటేనే క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే సందర్భం నుండి పార్టీ నాయకులపై ఆరోపణలు చేసే పరిస్థితికి మండల పరిధిలో దిగజారింది. దీంతో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో నెలకొన్న పరిస్థితులు ఎన్నికలపై ప్రభావం చూపేటట్లు కనిపిస్తోంది.

**ఎంత పని చేసినా గుర్తింపు లేదని కార్యకర్తల ఆవేదన**

పార్టీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో తమకు ఎటువంటి గుర్తింపు ఉండడం లేదని, పార్టీ కోసం కష్ట పడి పనిచేసినా కేవలం మిగతా 2లో..



# అంబేద్కర్ అందరివాడు

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికో, కులానికి సంబందించిన వాడు కాదని అందరి వాడని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎన్టిపిసి సెంటర్లో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్‌ను విశ్వ మానవుడిగా ప్రపంచమంతా గుర్తిస్తుందని తెలిపారు. కొలంబియా, జపాన్ వంటి యూనివర్సిటీల్లో అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేయడం అందుకు నిదర్శనమని అన్నారు. అంబేద్కర్ తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారని, ప్రపంచానికి ఒక దిక్సూచిగా మారిన అంబేద్కర్‌ను కులం ప్రతిపాదికగా గుర్తించడం భావ్యం కాదన్నారు. ఆధునిక భారతదేశ వ్యవస్థాపక నిర్మాతగా ఆయనను చెప్పుకొవచ్చని అన్నారు. బలహీనులకు అధికారం వస్తే బలవంతుడు ఆధిపత్యాన్ని తొలగించవచ్చని నమ్మిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడే విద్యపరంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేరేలా సమాజంలో మార్పులు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, చీదురు వసంతరావు, దుర్గం లింగయ్య, కమ్మగిరి శ్రీకాంత్, ఈదునూరి స్వరాజ్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..



ప్రజాజ్యోతి కరీంనగర్: బాల్యం నుండి ఎన్నో అవమానలు ఎదుర్కొంటూ ఉన్నత విద్యాభ్యాసం చేసి దేశానికీ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవిత ప్రస్థానం అందరికి ఆదర్శ ప్రాయమని బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజాస్వామ్యం అంటే రక్తపాత రహితంగా ప్రజల ఆర్థిక సామాజిక జీవితాలలో సృజనాత్మక మార్పులు తెచ్చే ప్రభుత్వ వ్యవస్థ అని అభివర్ణించారు. సాంఘిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం ఉండదని బాబా సాహెబ్ అంబేద్కర్ భావించారని మీసాల మల్లిక్ అన్నారు. కుల వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యానికి పెద్ద అవరోధమని ఆ రోజుల్లోనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆరోజుల్లోనే చెప్పారు. ప్రజాస్వామ్యం అనేది పార్లమెంటులోనూ ప్రభుత్వంలోనో ఉండదని సమాజంలో మాత్రమే ఉంటుందని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు. అంబేద్కర్ యొక్క ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా మీసాల మల్లిక్ కోరారు..

# నారాయణపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి) భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహిండం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత రత్న గ్రహిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన శేష జీవితాన్ని దళిత సమాజం పునరుద్ధరణకు అంకితం చేశారని కొనియాడారు. అంటరాని తనాన్ని రూపుమాపడానికి ఆయన చేసిన కృషి ఎనలేదని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలణకు తన గ్రంథాలతో ఎంతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేశారని అన్నారు. ఆధునిక భారత దేశంలో రాజకీయ విప్లవం కోసమే కాకుండా సామాజిక విప్లవం కోసం పోరాటం చేసిన గొప్ప దూరదృష్టి కలిగిన



యోధుడని స్మరించుకున్నారు.దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. బ్రిటీష్ వలస పాలన కాలంలో ప్రధానంగా ఆయన అణగారిన దళిత అస్పృశ్య ప్రజానీకం పరిస్థితులు, సామాజిక అణచివేత వివక్ష తదితర ముఖ్యమైన సమస్యల పరిష్కారంకోసం అటు బ్రిటీష్ ప్రభుత్వంతోనూ ఇటు దేశ పెత్తందార్లతోనూ సైద్ధాంతిక భావజాల పరంగా భౌతికంగా ద్విముఖ పోరాటాలు చేసిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా



తీసుకోని నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ అన్నమనేని మాధవరావు ఆకుల రాజయ్య మాజీ ఎంపీటీసీ పొన్నం చంద్రమౌళి ముఖేష్ నాగేష్ గాలి పెల్లి రాజమల్లు కల్లెపెల్లి శంకర్ రమేష్ శ్రవణ్ అనిల్ దేవేందర్ మహేష్ దుర్గరాజ్ అరవింద్ వినోద్ సాయి రవి పృథ్వీరాజ్ రవి సాయి మనోజ్ రాజేందర్ స్వామి వీరయ్య రవీందర్ చంద్రమౌళి రాజమల్లు తోపాటు కాలనీ పెద్దలు యువకులు పలువురు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని వర్గాలకు నిరంతరం కృషి చేసిన ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కారేక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, ఆర్డీవో మధుసూదన్, తహశీల్దార్ రాంమోహన్, వరంధన్, మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, గిరి నాగభూషణం, దుమాల రాజు కుమార్, బండ శంకర్, బాలే శంకర్, దుమాల గంగారాం, సంపత్, కారంగుల వసంత రావు, కాయితి శంకర్, నక్క జీవన్, కల్లేపల్లి దుర్గయ్య, బెజ్జంకి సతీష్, సురుగు శ్రీనివాస్, బోనగిరి దేవయ్య, బొళ్ళం విజయ్, నక్క విజయ్, బొల్లె శేఖర్, ప్రభాకర్, ధర రమేష్, గాజుల రాజేందర్,హరి అశోక్ కుమార్, సిరాజోద్దీన్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, మహంకాళి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జగిత్యాల తహసిల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, దుమాల రాజు కుమార్, బాలే శంకర్, మేక పవన్, ఉప్పరి రెడ్డి, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



సుల్తానాబాద్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని గొప్ప ప్రజ్ఞాశాలి అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు . ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరు కాగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు జ్యోతి ప్రజ్వలన చేయగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం పంచశీల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గం నుండి గొప్ప మేధావిగా పేరుపొందిన బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధాశక్తిని ఉపయోగించి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా నేడు అమలవుతున్న చట్టాలు అంబేద్కర్ చలువేనని అన్నారు. అంబేద్కర్ అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడని, అట్టడుగు అన గారిన వర్గాల అభ్యున్నతి అభివృద్ధి కోసం రిజర్వేషన్లు కూడా సాధించి పెట్టిన ఘనత బిఆర్ అంబేద్కర్ దేనని కొనియాడారు. నేడు భారత దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనని అలాంటి గొప్ప మేధాశక్తిగల నాయకుని జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ, అంబేద్కర్ ప్రపంచ మేధావులలో గొప్ప మేధావిగా గుర్తింపబడ్డాడని ఈరోజు అంటరానితనం నిరక్షరాస్యత రాజకీయ రంగాలలో రిజర్వేషన్ పొందుతున్నారంటే అంబేద్కర్ బిక్షే నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపల స్వరూప ప్రకాష్ రావు, మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్, కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, చింతల సునీత రాజు, దున్న పోతుల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అమిరి శెట్టి రాజలింగం, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, సంకనపల్లి లక్ష్మణ్, చిలుక రాజేశం, మంథని రమేష్, ఆర్నకొండ నరసయ్య, రుద్రారపు నరసయ్య, భారసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, మేనేజర్ అలీముద్దీన్, మున్సిపల్ సిబ్బంది విజయ్ , శ్రావణ్, రాజు, తో పాటు పలువురు పాల్గొన్నారు

## బి.ఆర్.అంబేద్కర్ కు ఘనంగా నివాలులు అర్పించిన బీసీ నాయకులు



ప్రజా జ్యోతి కరీంనగర్:133వ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి, భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా , విద్యా మరియు సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు అని తెలిపారు.ప్రజలు విద్యా ద్వారా ప్రయోజకులై దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరుకున్న వ్యక్తి అని అన్నారు. తన ఆశయాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.



## 8వ వార్డులో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ వాణరాసి మల్లవ్వ తిరుమలయ్య ఆద్వర్యంలో ఘనంగా అంబెద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా వార్డులో పండ్లు స్వీట్స్ పంపిణి చేసి అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి వివరించారు.

## బీరుపూర్ మండలంలో అంబెడ్కర్ జయంతి



బీరుపూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సింహులపల్లి ఇందిరా నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో లచ్చాలు, ఎస్సై గౌతమ్ పోవర్, చేరుపూరి శుభాష్, అడెపు తిరుపతి, ఎంపీటీసీ ఎడ్ల సృజన సూశీన్, మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్, పూడూరి శేఖర్, పూడూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం



ప్రజాజ్యోతి,శంకరపట్నం: శంకరపట్నం మండల పరిధిలో గ్రామాల్లో కేంద్రంలో తాసిల్దార్ అనుపమ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనుపమ రావు మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించితే భారత రాజ్యాంగాన్ని కాపాడినట్లే అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి) భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మండలంలోని రాముని పల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మీసా సత్యనారాయణ కార్యదర్శి శివకుమార్ గ్రామ ప్రత్యేక అధికారి సంపత్ శనిగారపు రాము ఆవునూరి బాలకృష్ణ రాజు లింగయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు



# ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహాన్ని అందించండి

**ముఖ్యమంత్రి కి ట్రస్మా వినతి**

గోదావరిఖని, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): పాఠశాలలకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహాన్ని అందించాలని ట్రస్మా విజ్ఞప్తి చేసింది . ఈ మేరకు రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ట్రస్మా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు .ప్రైవేట్ పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ పాఠశాలతో ప్రైవేట్ పాఠశాలలను కూడా అదే దృష్టితో చూడడం బాధాకరామని విచారం



వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. వ్యాపార రంగాలకు వసూలు చేసే ప్రాపర్టీ టాక్స్ కాకుండా సేవా రంగం వర్తించే టాక్స్ వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం వసూలు చేస్తున్న విద్యుత్ బిల్లును సెకండ్ క్యాటగిరి నుంచి సెవెంత్ కేటగిరీకి మార్చాలని, వైద్యశాలలో కల్పిస్తున్న చట్టపరమైన రక్షణ ప్రైవేట్ పాఠశాలలకు కల్పించాలని, చాలిచాలని వేతనాలతో విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న అర్హులైన ప్రతి ప్రైవేటు ఉపాధ్యాయుడికి హెల్త్ కార్డు ఇవ్వాలని,ఉచిత గృహ నిర్మాణం స్కీం మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న కఠినమైన విద్యా చట్టాలను సరళీకృతం చేయాలని,అన్ని జిల్లాల్లో కామన్ ఎగ్జామ్ ఫీజు వసూలు చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని , త్వరలో పరిష్కారం అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు రవీందర్ రెడ్డి చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ రెడ్డి,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ జనరల్ సెక్రటరీ అరుకాల రామచంద్రారెడ్డి ఉన్నారు

# అణగారిన వర్గాల ఆశా దీపం బి.ఆర్ అంబేద్కర్

**జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల వివక్షకు తావులేకుండ అత్యున్నత విలువలతో కూడిన లౌకిక గణతంత్ర ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగ బద్ధంగా సాధ్యమైందని అన్నారు. నూతన సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్ తోనే సాధ్యమైందని ఆమె అన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రఘువరణ్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మెట్ పల్లి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో ఆదివారం సాయి శ్రీనివాస హాస్పిటల్ లో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాము ఎండి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు, కొమ్మిరెడ్డి కరములు ఆయుర్వేద శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు ఐదు లక్షల విలువచేసే ఆయుర్వేద మందులను రోగులకు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి నియోజకవర్గం లోని ఆయా గ్రామాల నుండి రోగులు భారీగా తరలివచ్చి చికిత్సలు చేయించుకున్నారు అనంతరం మందులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస హాస్పిటల్, వైద్యులు డాక్టర్ బెజ్జారం శ్రీనివాస్, డాక్టర్ అవుట్ల లక్ష్మణ్ ,న్యాయవాది ఆఫీస్, ఎలలా జలపతి రెడ్డి, తుమ్మనపల్లి రాంప్రసాద్, కంబ సురేష్ లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## సెస్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

వేములవాడ, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణ సెస్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ వేడుకల్లో సెస్ సిబ్బంది బాస బాబూ, పిట్టల మల్లేష్, రాజేష్, శ్రీకాంత్, రమేష్ లు పాల్గొన్నారు.




# విశ్వమానవుడు డా.బి.ఆర్ అంబేడ్కర్

**మండల వ్యాప్తంగా ఘనంగా**
**అంబేద్కర్ జయంతి వేడుకలు**
**ఊరూరా బాబా సాహెబ్‌కు ఘన నివాళి**
**జైభీమ్ నినాదాలతో మార్మోగిన పల్లెలు**
**పలు చోట్ల బైక్ ర్యాలీలు**
**పూల మాలలు వేసి నివాళులర్పించిన**
**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



కొడిమ్యాల,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):నవభారత వైతాళికుడు..విశ్వమానవుడు..సామాజిక సమతా స్ఫూర్తి..సమున్నత విజ్ఞాన మూర్తి..బడుగుల దీప్తి..అణగారిన వర్గాల ఆశాజ్యోతి..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు కొడిమ్యాల మండల వ్యాప్తంగా ఆదివారం వైభవంగా జరిగాయి.వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,పలు పార్టీల నేతలు,అధికారులు,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఊరూరా పండుగ వాతావరణం తలపించగా జైభీమ్ నినాదాలతో పల్లెలు మార్మోగాయి.పలుచోట్ల యువకులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.సమాజంలో అసమానతలు రూపుమాపి సమసమాజ స్థాపన కోసం,అణిచివేయబడిన అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆయన కీర్తిని పలువురు కొనియాడారు.గుండు రాజ్ కుమార్,గడ్డం జీవన్ రెడ్డి,కొత్తూరి సతీష్,గుడికందుల మహేష్, వివిధ పార్టీల నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి ఘన**
**నివాళులర్పించిన నాయకులు**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్ వద్ద ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఇందులో భాగంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వడి నర్సింగ రావు, కొమిరెడ్డి కరమ్ లు పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రనావేణి సుజాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బార్ అసోసియేషన్ లో న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీజేపీ పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటి చేత్తో చక్రం తిప్పుతున్న మంత్రి శ్రీధర్ బాబు

**కాంగ్రెస్ ఖాతాలో పడనున్న పెద్దపల్లి ఎంపి స్థానం**

మంథని,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ విజయం ఖాయం అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.ఈ నెల 13న మంథని లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఈ విషయం స్పష్టంగా కనిపించింది.అదే వేదికపై మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 25వ వర్ధంతి కూడా జరిగింది.ఈ సన్నాహక సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శాసనసభ నియోజక వర్గాలకు చెందిన ఏడుగురు శాసన సభ్యులు ఒకే వేదికను ఉత్సాహంగా పంచుకున్నారు. గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని శాసనసభ్యులు వేదికపై నుంచి పిలుపునిచ్చారు. సన్నాహక సభ ఒక పండగ వాతావరణం లో జరిగింది. కార్యకర్తలు సమరోత్సాహంతో తమ తమ ప్రాంతాలకు వెళ్లిపోయారు.

**సీనియర్లను కాదని కొత్త యువ నాయకుని ఎంపిక**

పెద్దపల్లి లోక్ సభ ఎస్సీలకు రిజర్వుడు చేయబడింది. ఎన్నికల బరిలో సీనియర్లను కాదని మాల సామాజిక వర్గానికి చెందిన కొత్త నేతను బరిలోకి దింపాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. అనుకున్నట్లుగానే గడ్డం వంశీ కృష్ణను అభ్యర్థిగా ఖరారు చేసింది.

**పారిశ్రామిక ప్రాంతం పై (కాకా) ప్రభావం**

గడ్డం వెంకటస్వామి (కాక) రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వంశీకృష్ణను ఎన్నికల బరిలో నిలిపింది. అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్ పార్టీ ఆచితూచి వ్యవహరించిందని అందరూ భావిస్తున్నారు. వంశీకృష్ణ తాత అయినటువంటి గడ్డం వెంకటస్వామి (కాక) పెద్దపల్లి ప్రాంతంలో సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ప్రభావం ఈ ప్రాంతంలో చాలా ఉంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మొదలుకొని గోదావరిఖని వరకు ఆయన ముద్ర ఉన్నది.అప్పుల్లో కూరుకపోయి మూతపడే దశకు వచ్చిన సింగరేణికి కేంద్రం నుంచి 450 కోట్ల రూపాయలు సహాయం అందించి ఈ ప్రాంతంలో ఎంతోమంది కార్మికులకు ఆయన జీవితాన్ని అందించిన ఘనత (కాక) వెంకటస్వామిది. కాక కుమారుడు వివేకానంద కూడా ఒక మారు పార్లమెంటు సభ్యునిగా ఈ ప్రాంతంలో పనిచేశాడు. ఆయన కూడా ఈ ప్రాంతానికి సుపరిచితుడు. గడ్డం వంశి పెదనాన్న



చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడా కొనసాగారు. కాక కుటుంబానికి ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధం, పరిచయాలు ఇవన్నీ బేరీజులు వేసిన తర్వాతనే గడ్డం వంశీని ఫైనల్ చేశారని టాక్ ఉంది.

**అంతా మంత్రిపైనే భారం**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పైనే భారమంతా అనే టాక్ వినిపిస్తోంది. పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థులుగా బి.ఆర్.ఎస్ నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ (మాల) బిజెపి నుంచి గోమాస శ్రీనివాస్ (నేతకాని/మాల ఉప కులం) కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీకృష్ణ (మాల) పోటీలో ఉన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో మొత్తం 15 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మెజారిటీ ఓటర్లు సింగరేణి కార్మికులు. సింగరేణి కార్మికులతో మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పేరుకు ఇక్కడ ముక్కోణ పోటీ అయినా, ప్రధాన పోటీ బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య ఉంటుంది. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారు కావడం వారంతా ఒకే తాటిపై ఉండడం తమ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలనే పట్టుదలతో ఉండడంతో కాంగ్రెస్ కు గెలుపు నల్లేరు మీద నడకలా మారింది. శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర మంత్రి కావడంతో సహచర సాధన సభ్యులు పూర్తి సహకారం అందిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ సీటు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తన రాజకీయ చాణక్యం ప్రదర్శిస్తూ ఎన్నికల సమరంలో ముందుకు పోతున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 14 మంది ఎంపీలను గెలుచుకోవాలని టార్గెట్ నిర్ణయించు కోవడంతో మొదటి గెలుపు పెద్దపల్లి నుంచే తమ ఖాతాలో వేసుకోవాలనే పట్టుదలతో శ్రీధర్ బాబు ఉన్నారు.

---



## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**ఉచితంగా రోగులకు మందుల పంపిణీ**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) 'మెట్ పల్లి పట్టణంలో కీర్తిశేషులు పూదరి అనురాధ జ్ఞాపకార్థంతోశ్రీ అనురాధ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. శ్రీ అనురాధ చిల్డ్రన్ హాస్పిటల్ లో ఉచిత చిల్డ్రన్ వైద్య శిబిరం, గుండె వ్యాధులకు, బిపి షుగర్ టెస్టులు నిర్వహించారు. ఈఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూదరి శ్రీనాథ్ గౌడ్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి శ్రావణి, డాక్టర్ బి కౌశిక్ లు పట్టణ గ్రామీణ ప్రజలకు పలు చికిత్సలు అందించారు. సివిల్ హాస్పిటల్ ముందట గల శ్రీ అనురాధ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి నియోజకవర్గం లోని ఆయా గ్రామాల నుంచి రోగులు భారీగా తరలివచ్చి రోగ చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**భావితరాలకు స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందాలన్నారు సమాజంలో కుల వివక్ష రచించి ప్రతి ఒక్కరు సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సంస్కరణలకు ఆద్యుడని భీమ్ రావు రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడని 1891 ఏప్రిల్ 14 1956 డిసెంబర్ 6 ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా పని చేశారని ఇతను కులంబియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ డాక్టర్ పట్టాలని పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారన్నారు న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రలో పరిశోధనలు చేశారని మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా ఆర్థికవేత్తగా పని చేశాడన్నారు. తర్వాత భారతదేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళిత సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారన్నారు. 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మతమార్పిడి చేసుకున్నారు. భారత రాజ్యాంగ రూపకల్ప డాక్టర్ బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయిం కౌన్సిలర్లు ఏంబెరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ బలిజ పద్మ, రాజారెడ్డి, గంధం గంగాధర్ నాయకులు పేట భాస్కర్, పసుల కృష్ణ ప్రసాద్, బలిజ రాజారెడ్డి, ఎంబెరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చెట్లపల్లి రంజిత్, చిట్యాల లక్ష్మీనారాయణ, శ్రీరాముల అమరేందర్, కొంతం నవీన్, నేమూరి భూమయ్య, అయిండ్ల గణేష్, తునికి సాయి, బలిజ శివ, చిట్యాల అశోక్ , తెడ్డు విజయ్, కండ్లె నరేష్ గొల్లపల్లి ఎల్లయ్య చిట్యాల సందీప్ ధనని లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



---

# ప్రజాస్వామిక తెలంగాణే ధ్యేయంగా ముందుకు

**త్వరలోనే అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తాం**

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే**

గోదావరిఖని, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్య తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ ఆఫీస్ టీ జంక్షన్ సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.రామగుండం కార్పొరేషన్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అక్కడిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభ లో ఎమ్మెల్యే మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్



బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి సహాయ ,సహకారాలు అందించిందన్నారు. రామగుండం నియోజకవర్గంలోజరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు., అంబేద్కర్ ఆలోచన విధానాలకు ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు.గతంలో అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం కోసం సింగరేణి సి&ఎండి వద్దకు వెళ్లి మరీ ఈ స్థలం కేటాయించడంలో ముఖ్యపాత్ర పోషించామని గుర్తు చేశారు.రానున్న రోజులలో ఖచ్చితంగా ఈ ప్రాంత దళిత కుటుంబాల ఆకాంక్ష మేరకు అంబేద్కర్ భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ ఆత్మీయంగా శాలువాతో సత్కరించారు.ఈ జయంతి ఉత్సవాల లో నగ మేయర్ అనిల్ కుమార్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఘన నివాళులర్పించిన న్యాయవాదులు**

వేములవాడ, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ రూపశిల్పి, మొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఇది కేవలం క్యాలెండర్ లోఒక తేదీ మాత్రమే కాదని, సామాజిక న్యాయం, సమానత్వానికి అంకితమైన ఒక గొప్ప వ్యక్తి జీవితాన్ని స్మరించుకునే సందర్భమని, భారతీయ చరిత్రలో ముఖ్యమైన వ్యక్తి అంబేద్కర్ అని, న్యాయనిపుణుడుగా, ఆర్థికవేత్తగా, రాజకీయ వేత్తగా, సంఘ సంస్కర్త గా ఎనలేని సేవలను అందించారని, అంటరానివారిపై (దళితులపై) సామాజిక వివక్షను నిర్మూలించడానికి పోరాటం చేసిన గొప్ప మహనీయుడని, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాడటానికి తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు ప్రతాప సంతోష్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పోత్తూరు అనిల్ కుమార్, పెంట రాజు, నక్క దివాకర్, కముటం అంజయ్య, గడ్డం సత్యనారాయణ రెడ్డి, బొడ్డు ప్రశాంత్ కుమార్, గొంటి శంకర్, పర్ల పెల్లి అంజయ్య, గుజ్జె మనోహర్, సుంకపాక నవీన్ కుమార్, బొడ్డు గంగరాజు, మహిళ న్యాయవాదులు అన్నపూర్ణ, సుజాత, మమత ఉన్నారు.

## బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు వెలకట్టలేనివి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బహుజన సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**



వేములవాడ, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహానికి నివాలర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా చేసిన సేవలు వెలకట్టలేనివన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ ప్రజలందరికీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసి, కల్పించిన హక్కుల వలనే ఈరోజు ఇలా ఉన్నాం అనే విషయాన్ని గుర్తు గుర్తుచేసుకున్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో సామాజిక సమానత్వం కల్పించిన మహనీయుడు అని తెలిపరు. ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయ సాధనకు కృషి చేయవలసిందిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదురి శ్రీకాంత్, ఆరెల్లి రాజు, మల్లారం హరీష్, అలువాల రాము, లక్కే చందు, జింక ప్రకాష్, నేదురి వంశీ, తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): న్యాయవాదుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. ఆదివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయ శాఖ మంత్రిగా, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఓటు వజ్రాయుధమని ఓటు హక్కు కోసం అంబేద్కర్ చేసిన కృషి నేడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం తన వంతుసహకారం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారిగా కోర్టు ప్రాంగణానికి వచ్చిన ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, కార్యవర్గ సభ్యులు రామటెంకి శ్రీనివాస్, గుజ్జేటి సత్యనారాయణ, చెలికల పద్మజ, పులిపాక ప్రవీణ్ కుమార్, భాస అనురాధ, దామ సంతోష్, ఇరుగురాళ్ల సంతోష్, భాను కృష్ణ, మహేందర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్రావు, నడిపెల్లి కిషన్ రావు, చందాల శైలజ, సంజయ్ కుమార్, జాగిర్ రాజయ్య, గుర్రం నారాయణ, మేడ చక్రపాణి, ఆరె మధు, గోపాల్ రెడ్డి, వరలక్ష్మి, ఎండి ఉమర్, ముచ్చకుర్తి కుమార్, సానం మురళి, ఆసంపల్లి రవీందర్, కొమురెల్లి, ప్రసన్న పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆలోచన విధానాలతో ముందుకు సాగాలి

**కళాశాల కరస్పాండెంట్ చంద్ర ప్రకాష్**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి) : విద్యార్థులు నూతన ఆలోచన విధానాలతో ముందుకు సాగాలని సాహితీ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కల్వకోట చంద్ర ప్రకాష్ అన్నారు. ఆదివారం మెట్ పల్లి పట్టణంలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఒ రవడితో నూతన ఆలోచన విధానాలతో తమ భవిష్యత్తు కొరకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఆధునిక యుగంలో పోటీపడుతూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకోవాలని ఇందుకు కావాల్సిన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలనిసూచించారు.అనంతరం విద్యార్థినిలు సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. ఆట పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగాకార్యక్రమాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు హరిప్రసాద్, సంతోష్, నరేష్, భరత్, రూపేష్, నాగరాజు ఉపన్యాసకులు ప్రవీణ్, అనిల్, గంగారాం, మాధవి, స్వర్ణలత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపతానికి నివాళులర్పిస్తున్న సీనియర్ సిటీజన్లు



జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు. జగిత్యాల ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్అన్నారు.ఆదివారం అసోసియేషన్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక చట్రంలో దురాచారాల పేరుతో నలిగిపోయిన వారిని ఉద్ధరించే రీతిలో భారత రాజ్యాంగ రూపకల్పన జరిగిందన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణా సాదించుకున్నామన్నారు.రాజ్యాంగంలో సార్వత్రిక ఓటు హక్కును కల్పించిన అంబేద్కర్ పోరాడితినే రాజువు,అమ్ముకుంటే బానిసవు అవుతావని చైతన్య సందేశమిచ్చిన మహనీయుడని కీర్తించారు.అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళిత,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో ప్రయోజన పథకాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వి.ప్రకాశ్ రావు,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,కార్యదర్శి నాగేందర్ రెడ్డి,కోశాధికారి షాహిద్ బాబా,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ధర్మపురి అధ్యక్షుడు కంద్లే గంగాధర్,,దిండిగాల విట్టల్,ఎం.డి. యాకూబ్, సీనియర్సిటీజేన్స్,పెన్షనర్ల,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ కు నాయకుల నివాళి



వేములవాడ, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లిలో ఆదివారం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 14న నవ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీ ఏర్పాటు చేసి, బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనీకి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రామతిర్థపు మాధవి– రాజు, కౌన్సిలర్ లు జయ సలీం,సిరిగిరి చందు, జోగిని శంకర్,గోలి మహేష్, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్,సీనియర్ న్యాయవాది చెర్ల ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ,గుడిసె మనోజ్ కుమార్, నల్ల సతీష్ రెడ్డి మేకల శ్రీను,గుడిసె పవన్ గుడిసె అనిల్,గుడిసె ప్రవీణ్ గుడిసె ప్రభాకర్,అన్ని కుల సంఘాల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల నాయకురాలు, తదితర సభ్యులు పాల్గొన్నారు.



### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు

## బార్ అసోసియేషన్ నివాళి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతి వేడుకలు సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అంబేద్కర్ అనే వ్యక్తి భారతదేశానికి ఒక వెలుగు లాంటి వాడని, ఆయన ఖ్యాతి ఎల్లలు దాటిందని తెలిపారు. అలాంటి మహోన్నత వ్యక్తి భారత దేశంలో పుట్టడం భారత జాతి చేసుకున్న గొప్ప వరమని కొనియాడారు. అంబేద్కర్ చూపించిన బాటలో అందరు నడిచి భారతదేశాన్ని, సామాజికంగా ఆర్థికంగా, విజ్ఞానపరంగా ప్రపంచంలోనే ముందు వరసకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకటి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వ్యక్తి కాదు ప్రపంచం గర్వించే శక్తి

**ఆల్ ఇండియా అంబేద్కర్**
**యువజన సంఘం మండల కన్వీనర్ దుర్గం మల్లేష్**



కాల్వ శ్రీరాంపూర్,ప్రజా జ్యోతిఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాఅక్క అక్కదుప్రపంచ దేశాలుగర్వించే శక్తి అనిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్దుర్గం మల్లేష్ సమత సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షులు ఆసాది పురుషోత్తం సీనియర్ న్యాయవాది మారా కిషోర్ లు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాల మహానాడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జాహేద్ పాషా ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జన్మదిన వేడుకలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదాసి సువర్ణ రామచందర్ మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబశివరావు మాల మహానాడు నాయకులు గీసా రాజయ్య చెవుల రాజమల్లు కంది రాజబాబు కారంగుల రమేష్ బందెల ఎల్లయ్య కోట సదానందం దాసరి రమేష్ దాసరి రామచంద్రం చెవుల ప్రభాకర్ దాసరి అనిల్ దాసరి రమేష్ జిలకర రాకేష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఖని లో ప్రధాని చిత్ర పటానికి క్షీరాభిషేకం

గోదావరిఖని, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం పై ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఆదివారం రామగుండం కార్పోరేషన్ 46వ డివిజన్ కాకతీయనగర్ లో ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి నడ్డా చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలకు బీజేపీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో రూపొందించిందని తెలిపారు. వికసిత భారత్ లో భాగంగా వచ్చే ఐదు సంవత్సరాలు పేద ప్రజల కోసం ఉచిత రేషన్ బియ్యం పంపిణీ,రూ.20లక్షల వరకు ముద్ర లోన్,70 సంవత్సరాల వయసు పైబడిన వారికి కూడా 5లక్షల వరకు ఆయుస్మాన్ భారత్ అమలు,రానున్న రోజుల్లో అదనంగా పేదల కోసం 3కోట్ల ఇండ్లు ఉచితంగా నిర్మాణం, పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా దేశంలోని ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్,పైపు లైన్ ద్వారా గ్యాస్ కనెక్షన్లు హామీలు ఇచ్చినట్లు తెలిపారు.14 అంశాలతో మేనిఫెస్టో విడుదల చేయడం అభినందనీయమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ ఆధ్వర్యంలో నాలుగు వందల పార్లమెంట్ స్థానాలు సాధించి నరేంద్రమోదీ మూడవసారి ప్రధాని అవుతారని ఆకాంక్షించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను గెలిపించేందుకు కార్యకర్తలు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, నాయకులు కొమ్మ శ్రీనివాస్, అడ్డురి రాజేష్,మంద శ్రీనివాస్, కుమ్మరి మల్లేష్,చల్ల వేణు రెడ్డి,కాసిపేట సంతోష్,వడ్డేపల్లి సదానందం,దుబాసి రాము పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి



ముస్తాబాద్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత మరియు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,అంబేద్కర్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల జెడ్పిటిసి గుండం నర్సయ్య,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు జోగెల్లి నాగరాజు,మాజీ సర్పంచ్ కాశోల్లా పద్మ- దుర్గాప్రసాద్,బిఎస్పి రాష్ట్ర నాయకులు అంకని భాను,వివిధ పార్టీ నాయకులు జవ్వాజి బాలకృష్ణ గౌడ్,కర్రోళ్ల దేవయ్య,అంకని రంజిత్,కాసొల్లా సాయిప్రసాద్,మచ్చ చంద్రయ్య,కర్రోళ్ల బాలయ్య,జెల్ల భూమయ్య,నగునూరి దుర్గప్రసాద్,నగునూరి చందు,అంకని ఎల్లం,కాసొల్ల రామస్వామి,జెల్ల ఎల్లం,కర్రోళ్ల నవీన్,కర్రోళ్ల అజయ్,అంకని అశోక్,బోడెల్లి మైసయ్య,లింగంపెల్లి ఎల్లయ్య,బద్దయ్య, బాలకృష్ణ,చింతకింది మల్లేష్,రొడ్డ దేవదాస్, అంబేద్కర్ సంఘ నాయకులు మరియు యూత్ సభ్యులు సాయి,చరణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు బి.ఆర్ అంబేద్కర్

**ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ఏప్రిల్14( ప్రజా జ్యోతి): నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వసమానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు బాబా సాహెబ్ అని, భారతసమాజానికి అత్యుత్తమమైన, పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ అని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉన్నారని అన్నారు. అప్పుడు అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ప్రవేశపెట్టడం ద్వారానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడి





తెలంగాణ తెచ్చారని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ మీద ఉన్న గౌరవం,అభిమానంతోనే దేశంలో ఎక్కడా లేనివిధంగా అంబేద్కర్ కోసం కేసీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, సచివాలయం కు కూడా అంబేద్కర్ పేరును పెట్టి ఆయనకు నిజమైన నివాళి అర్పించింది కూడా కేసీఆరే అన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పేరిన హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని దళిత కుటుంబాలతో పాటు రాష్ట్రంలో లక్ష 30 కుటుంబాలకు దళిత బంధు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు అని కొనియాడారు... అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దళితులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు,వార్డు అధ్యక్షులు,ఇతర ప్రజాప్రతినిధులు,ప్రజలు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

**సిరిసిల్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు రిజర్వేషన్లు పొందుతున్నామన్నారు. 1982 అన్న నందమూరి తారకరామారావు మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయ లక్ష్యంగా తెలుగు దేశం పార్టీని స్థాపించారన్నారు. సామాన్యులకు ప్రభుత్వ పలాలు అందాలనే ఉద్దేశ్యం తో రాజ్యాంగ బద్దంగా మాండలిక వ్యవస్థ ను ఏర్పాటు చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బింగి వెంకటేశం,తంగళ్లపెల్లి ప్రధాన కార్యదర్శి పంజా బాలరాజు,ఆరే మల్లేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఆయన సూచించిన మార్గంలో పయనించి నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున వేములవాడ పట్టణంలో బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించిన భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించారని అన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు జరుపుకోవడం మనకు గర్వకారణం అన్నారు.. దేశ స్వతంత్ర ఉద్యమంలో ఆనాటి మహనీయులతోని కలిసి కీలకపాత్ర పోషిస్తూనే దేశ స్వతంత్ర అనంతరం తన మేదో సంపత్తితో ప్రపంచంలో మన దేశం ఏ విధంగా ముందుకు పోవాలో మార్గదర్శనం చూపిన గొప్ప మహానియుడన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని మతాల ప్రజలు, అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి అన్ని దేశాల్లో ఉన్న చట్టాలను మేలవింపు చేసుకొని మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. చట్ట సభల్లో బలహీన వర్గాలు కోసం పోరాడిన యోధుడని,వారి ఆలోచనలను ఈ తరం యువత స్ఫూర్తిగ తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఆనాడే రానున్న కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో బడుగు,బలహీన,వర్గాల ప్రజలు ఎ విదంగా ముందుకు పోవాలో సూచించిన గొప్ప మేధావి అన్నారు. ఆ మహనీయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వాలు నడుస్తున్నాయని, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అన్నారు.





## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఘన నివాళులర్పించిన తారకరామ్ నగర్ వాసులు**

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం జగిత్యాల పట్టణంలోని తారక రామ్ నగర్ మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా 47వ వార్డు కౌన్సిలర్ చాంద్ పాషా మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా భారతీయుల గుండెల్లో నిలిచారని కొనియాడారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళిత మహిళలు, కార్మిక హక్కుల కోసం అలుపెరుగని పోరాట చేసిన యోధుడని గుర్తు చేశారు. కౌన్సిలర్ గా ఉన్నానంటే అంబేద్కర్ కల్పించిన హక్కు వల్లేనని తెలిపారు. అనంతరం జిల్లా రవీందర్ మాట్లాడుతూ దేశంలో అన్ని మతస్తులు, దళిత గిరిజనులు, వెనుకబడిన కులాలకు సమన్యాయం జరిగేలా వారి హక్కులను భంగం కలగకుండా ఉండేందుకు సార్వభౌమాధికారాన్ని కల్పించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. తదనంతరం మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రశాంత్ అంబేద్కర్ రూపొందించిన హక్కుల వల్లే ఈరోజు ఓటు హక్కు వినియోగించుకుంటున్నామని, బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రచించి, ఒక బహుమతిగా అందజేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కొండ శ్రీను, జెల్లా రవీందర్, సిరాజ్, మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రశాంత్, కొండవేను, తిరుపతి, మురళి, నర్సింగ్, కాసిం, రాజన్న, కట్ట లక్ష్మన్, రాజేష్ వేరేషం, కొండనాగు, అజయ్, సాగర్, నరేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



మంథని, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) ఆదివారం సాయంత్రం అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంథని బస్ డిపో వద్ద పోలీసులు పట్టుకున్నారు.వాహనాన్ని మంథని పోలీస్ స్టేషన్ కు తరలించారు వివరాలు తెలియాల్సి ఉంది.మంథని లో ఈ వారంలో ఇది రెండో సంఘటన కాగా అక్రమ బియ్యం తరలింపు పై ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ తరలించే ఇద్దరు వ్యాపారుల మధ్య తలెత్తిన వివాదం వల్ల ఒకరి విషయంలో మరొకరు జోక్యం చేసుకొని సమాచారాన్ని పోలీసులకు చేరవేసినట్లు తెలియ వచ్చింది.



## ఘనంగా బాబా సాహెబ్ జయంతి వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గంభీర్పూర్ గ్రామంలో ఎంపీపీ జవ్వాజి రేవతి అంబేద్కర్ చిత్ర పటానకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుల బాటలో నడవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. తకళ్ళపెల్లి గ్రామంలో మాజీ సర్పంచి మోలిగే లక్ష్మి శ్రీనివాస్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇప్పపెల్లి గ్రామంలో గ్రామస్థులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

- **అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి**
- **సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్**




జమ్మికుంట, ఏప్రిల్14( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని స్పందన అనాథ ఆశ్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నీ పురస్కరించుకొని సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు.. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు స్థానిక పోలీస్ సిబ్బంది హాజరై పిల్లల తో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేశారు..ఈ సందర్భంగా పిల్లలందరికీ నోట్ బుక్కులు,పెన్నులు ఫ్రూట్స్ పంపిణీ చేసి పిల్లలకు అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని తను పేద బడుగు బలహీన వర్గాల నుండి వచ్చి దేశానికి చేసిన సేవలు, తన త్యాగాన్ని గుర్తు చేస్తూ పిల్లలు విద్యావంతులుగా ఎదగాలని పిల్లలకు సూచనలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తమేక మల్లరత్నం, తిప్పారపు రమేష్ బాబు, శ్రీనివాస్, దొడ్డరాజు ,చిరంజీవి సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు



మల్యాల, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఆదివారం మల్యాల మండల కేంద్రంలో బ్యాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలంతా ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటారని,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జడ్పిటిసి కొండపలకల రామ్మోహన్రావు, మండల అంబేద్కర్ సంఘం నాయకులు,వివిధ పార్టీల అధ్యక్షులు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీ వ్యాపారులైన కట్కం బ్రదర్స్ పై కేసు నమోదు

**కిలోన్నర బంగారం, ఏడు లక్షల నగదు సీజ్..**
**విధులకు ఆటంకం కలిగించిన**
**కుటుంబ సభ్యులపై కేసు.**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 ( , ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఎస్ డి పి ఓ, మెట్ పల్లి రవీందర్ కుమార్ ఇంచార్జ్ డి.ఎస్.పి, స్పెషల్ బ్రాంచ్ ఉత్తర్వుల ప్రకారం మెట్ పల్లి పట్టణానికి చెందిన కట్కం ప్రకాష్ ఆయన సోదరుడు రమేష్ ల ఇద్దరి కుమారులు కట్కం శివ, కట్కం కార్తీక్ ల ఇంట్లో సోదాలు నిర్వహించినట్లు ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. ఈ సోదాలలో ఏలాంటి అనుమతులు లేకుండా పాన్ బ్రోకర్స్ పేరుతో ప్రజల వద్ద నుండి బంగారం తాకట్టు పెట్టుకొని అత్యధిక వడ్డీ వసూలు చేస్తున్నారని నమ్మదగిన సమాచారంతో పాటు పలువురి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. వారి వద్ద ఉన్న లైసెన్స్ కాలం చెల్లిందని తెలిపారు. ఈ లైసెన్స్31-03-2023 వరకు మాత్రమే ఉందని ఏప్రిల్ 01-04-2023 నుండి ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు లేకుండా బంగారం తాకట్టు పెట్టుకుని అత్యధిక వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి వద్ద నుండి ఒక కిలో 506 గ్రాముల బంగారం సుమారు 90 లక్షల విలువ గల బంగారము ఏడు లక్షల రూపాయల నగదు మరియు 13 రసీదు పుస్తకాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ తెలిపారు. స్వాధీన పరుచుకున్న సొమ్ము మొత్తం విలువ సుమారు 97 లక్షలు ఉంటుందని నిర్ధారించుకొని ప్రభుత్వ పంజుల సమక్షంలో జూనియర్ అసిస్టెంట్ బట్టు రాజ్ కుమార్, ఎమ్మార్వో కార్యాలయం గోరుమంతుల సుధాకర్ రికార్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో దొరికిన నగదును బంగారాన్ని పంచనామా చేసి సీజ్ చేయడంజరిగిందన్నారు.అనంతరం కట్కం ప్రకాష్, కట్కం రమేష్, కట్కం శివ, కట్కం కార్తీక్ అనే నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. తనిఖీల సమయంలో పోలీసులకు సహకరించకుండా పై అధికారి ఉత్తర్వులను ధిక్కరించి పురుగుల మందు తగుతామని బ్లాక్ మెయిల్ చేసి అధికారుల విధులకు ఆటంకం కలిగించిన కటుకం ప్రకాష్, ఆతని భార్య సునంద, కుమారుడు కార్తీక్, కోడలు పై విధులకు ఆటంకం కలిగించినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చిరంజీవి తెలిపారు.ఈ దాడుల్లో రెవిన్యూ అధికారులు బట్టు రాజ్ కుమార్, గోరుమంతుల సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య మహాసభ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



జమ్మికుంట, ఏప్రిల్14( ప్రజా జ్యోతి): ఆర్యవైశ్య మహాసభ జమ్మికుంట పట్టణ,యువజన మరియు మహిళా కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక సువర్ణ పంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు..ఈ కార్యక్రమములో ముఖ్య అతిథి అమరవాది లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పోరేషన్ నిధులతో ఏర్పాటు, ఉప్పల్ భగాయత్ లో భవణ నిర్మాణం, వైశ్య సంఘ సభ్యత్వాలు పెంచుకోవడం గురించి మాట్లాడినారు... చందా రాజు మాట్లాడుతూ సంఘ పటిష్ఠత బలోపేతానికి అందరం కృషి చేయాలని తెలిపారు.. ఆర్యవైశ్య సంఘ భవణ నిర్మాణము చేయాలని కోరారు.. అధ్యక్షులు కె ఆర్ వి నర్సయ్య మాట్లాడుతూ తన పదవీ కాలంలో అందరి సహకారంతో జమ్మికుంటు భవనిర్మాణం చేపడుతానని, సంఘ సభ్యత్యాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కొండ్ల మల్లికార్జున్, ఆగిరివెంకటేష్,ఉప్పుల శారద, కాచం సుష్మ, సామ్రాజ్య లక్ష్మి,కన్నకృష్ణ, చందా రాజు, శివనాథుని, శ్రీనివాస్, ఏలిమిల్ల రాజేంద్రప్రసాద్, యాద సతీష్,బచ్చు భాస్కర్,రాష్ట్ర జిల్లా బాద్యులు హాజరయ్యారు..

## మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన దీక్ష

**పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ముస్తాబాద్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) గత పది సంవత్సరాల పరిపాలన కాలంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, రాష్ట్రానికి చేసిన అన్యాయాలను,విభజన చట్టంలో ఇచ్చిన అమలు కాని హామీలపై రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీల ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్,కాంగ్రెస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎదునూరి భానుచందర్, మెర్గు యాదగిరి గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ నాయకులు

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిభా పూలే**
**మహాత్మ జ్యోతిభా, సావిత్రిభాయిపూలే**
**విగ్రహ ఆవిష్కరణలో పర్శ హన్మాండ్లు**

గంభీరావుపేట, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :భారతదేశ తొలి సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల కోసం విద్యనే ఆయుధంగా చేసుకుని చైతన్యానికి పాటు పడ్డ బడుగు వర్గాల ఆశాజ్యోతి ఆచార్య మహాత్మ జ్యోతిభాపూలే అని ముధిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు అన్నారు. గంభీరావుపేట మండలం కోళ్ళమద్ది గ్రామంలో ముధిరాజ్ యూత్ వెల్ఫేర్ ఆసోసియేషన్ అధ్యక్షులు శాత్రబోని రవి ఆధ్వర్యంలో ముధిరాజ్ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిభా సావిత్రిభాయి పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ... అణగారిన వర్గాల కోసం అనేక అవమానాలను, దాడులను ఎదుర్కోన్న చరిత్ర మహాత్మ జ్యోతిభా పూలేదన్నారు. మహిళల సంక్షేమం కొరకు తన సతీమణి సావిత్రిభాయి పూలేకు విధ్యనేర్పి, మహిళా పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యనేర్పిన మహానుభావుడన్నారు. అంటరాని తనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జ్యోతిభాపూలే, వి తంతు వివాహాలను ప్రోత్సహించారన్నారు. భారతదేశ చరిత్రలోనే అణగారిన వర్గాలకు విద్యనే ఆయుధంగా చేసుకుని చైతన్యానికి అతని సేవలన గుర్తించి ఆయనకు భారతరత్న భిరుదు ఇచ్చి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కోళ్ళమద్ది గ్రామ మాజి సర్పంచ్ ఏనుగు కేశవరావు, ముదిరాజ్ సంఘం మండల మరియు గ్రామ అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్. దేవయ్య, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు చౌ ప్పరి రామచంద్రం, అంబటి శేఖర్. బిసి స్టడీ సర్కిల్ జల్లా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, ముధిరాజ్ సంఘం రాష్ట్ర న్యాయ సలహదారు పిట్టల భూమేష్, మండల గౌరవ అధ్యక్షులు ఈరవేని రమేష్, ముదిరాజ్ సంఘం మండల యూత్ అధ్యక్షులు ఈరవేని సంజీవ్, మండల ప్రధానకార్యదర్శి పిట్ల బాబు, మండల ఉపాధ్యక్షులు మచ్చ ఆనందం, మండల కోశాధికారి తోక దేవదాసు. ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గొడుగు నర్సయ్య, మత్స్యశాఖ డైరెక్టర్ కూపవేని పర్శరాములు, ముధిరాజ్ సంఘం సీనియర్ నాయకులు చొక్కాల రాము. నాగారపు దేవేందర్. పిట్ల నర్సయ్య, మెత్కు రాజు. శాత్రబోయిన దె పరాజు, కోళ్ళమద్ది ముధిరాజ్ సంఘం మరియు యూత్ సంఘం నాయకులు, ఆయా మండల, గ్రామాల ముధిరాజ్ సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జింక మల్లన్న జాతర



కథలాపూర్, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం రోజున జింక మల్లన్న స్వామీ జాతర ఘనంగా జరిగింది. కోరిన కోర్కెలు తీర్చి సల్లంగా చూడూ స్వామి అంటూ భక్తులు మల్లన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసారు. వచ్చిన వారందరికి అన్న వితరణ చేశారు.సాయంత్రం డప్పుచప్పుల మధ్య ఒగ్గుకళాకారుల ప్రదర్శనలు, విన్యాసాల నడుమ బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్న జాతరతో సిరికొండ సందడిగా మారింది. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆంజనేయ స్వామి దీక్షపరులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్ , అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షుడు తడకపెల్లి భూమయ్య, ఎంపిటిసి ఒగ్గు నరసయ్య యాదవ్, అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు పసుల వెంకటి, గన్నారం నరసయ్య, సావనపల్లి రాకేష్ , కాసుపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు

## ఓట్లడిగే నైతిక అర్హత లేదు

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.**

**బండి సంజయ్ మంత్రి పొన్నం కాలిగోటి కూడా సరిపోడు.**

**కౌశిక్ రెడ్డి తాడిచెట్టులాగా పెరిగాడు కానీ సబ్జెక్టు లేదు**




హుజురాబాద్ / ప్రజా జ్యోతి : బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలకాలంలో ప్రజా వ్యతిరేక విధానాలు,తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయం,కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలలు మరియు విభజన చట్టంలో ఆమలు కాని హామీలపై ఆదివారంనాడు కరీంనగర్ లో బీసీ మరియు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన నిరసనదీక్షలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో ఉండక ఉనికి కోసం పక్క నియోజకవర్గంలో వెళ్లి సినిమా డైలాగులు కొడుతున్నాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రుల పైన విమర్శలు చేస్తూ తిరుగుతున్నాడు.పెద్దవాళ్ళను విమర్శిస్తే పెద్ద పేరు వస్తుంది అనుకుంటే పొరపాటు దేనికైనా ఓ స్థాయి ఉండాలని కౌశిక్ రెడ్డి తెలుసుకుంటే మంచిదని అన్నారు.బిజెపి పార్టీ అంటే సోషల్ మీడియాలో పేపర్లో వార్తలతో,ప్రచారాలు తప్ప అభివృద్ధిలో చేసింది ఏం లేదు.బండి సంజయ్ ఎంపీగా హుజరాబాద్ నియోజకవర్గనికిఏఏ నిధులు తీసుకువచ్చారో హుజరాబాద్ ప్రజలకు చెప్పాలి.బిజెపి పార్టీలో చేరకపోతే సిబిఐ,ఈడితో రైడ్ చేపిస్తారు,బిజెపి ప్రభుత్వంలో స్వేచ్ఛ ఉండదు.హుజురాబాద్ నియోజకవర్గం లో నీ కమలాపూర్ లో రైల్వే బ్రిడ్జి లేక అక్కడ ప్రజలు అంబులెన్స్ లో రోగులను తీసుకొని వెళ్తే ఇబ్బంది పడుతున్నారని.అప్పుడున్న మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బండి సంజయ్ ఉప్పల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయలేదని అన్నారు.మళ్లీ ఇప్పుడు వచ్చి ఎలా ఓట్లు అడుగుతారని,ఓట్ల కోసమే మళ్ళీ అభివృద్ధి అంటున్నారు. పార్లమెంటులో పరిధిలోని ఏడు అసెంబ్లీలో నియోజకవర్గాలతో పోటీ పడి హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అత్యధిక ఓట్లు తీసుకవచ్చే బాధ్యత నాదనీ ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమే**

**ఐకమత్యమే సంఘానికి బలం**

**ఘనంగా పటేల్ యూత్ ఫోర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**




ప్రజాజ్యోతి ,కరీంనగర్ బ్యూరో: యువకుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువకులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్లోని బొమ్మకల్ బైపాస్ లోని ఈ కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పటేల్ యూత్ ఫోర్స్ ప్రథమ వార్షికోత్సవ గర్జన సభ కు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువకులు మంచి విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ఒక లక్షాన్ని ఏర్పరుచుకొని కష్టపడి ముందుకు సాగితే వారి కుటుంబానికి, దేశానికి , సమాజానికి ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. దేశంలో పేదరికం నిర్మించడానికి ప్రధాని మోడీ ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశిస్తున్నారని అన్నారు. తనను గెలిపిస్తే మోడీని చేసే అవకాశం ఉంటుందని అన్నారు. దేశంలోని 27 మంది బీసీలకు, 12 మంది ఎస్సీలకు, 8 మంది ఎస్టీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించారని తెలిపారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు ముస్లిం సంక్షేమానికి పాటుపడ్డారు అన్నారు. ట్రిపుల్ తలాక్ నిషేధించడంతో పాటు ,370 ఆర్టికల్ ను రద్దుచేసి జమ్ము కాశ్మీర్ ను ఇండియాలో కలిపేందుకు మోడీ చేసిన సేవలు దేశానికి గర్వకారణం అన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జేఏసీ కన్వీనర్ విట్టల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పటేల్ లే ముఖ్య పాత్ర పోషించారన్నారు. హార్దిక్ పటేల్, బండి సంజయ లను పూర్తిగా తీసుకుంటే దేశంలో దేన్నైనా అధిగమించవచ్చని పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణం నిర్మాణం కోసం యువత పాటుపడాలని సూచించారు. తెలంగాణలో పటేల్ యూత్ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. పటేల్ యూత్ ఫోర్స్ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామన్నారు. తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాజ్యాధికారం వైపు మున్నూరు కాపులు పయనించాలని సూచించారు. ఐకమత్యమే సంఘానికి బలమని అన్నారు. పటేల్ గెజిట్ గా తీసుకురావడంతో పాటు హైదరాబాదు నగరంలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ, అడ్వకేట్ జేఏసీ నాయకులు కొమ్ము రవి పటేల్, కూరెల్లి శ్రీధర్ పటేల్, సతీష్ పటేల్ ,రాజేందర్ పటేల్, జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ సూదుల వెంకటరమణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామినేని మధుసూదన్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఆబూసీ శ్రీనివాస్ పటేల్, జిల్లా కార్యదర్శి,కొత్త సత్యనారాయణ పటేల్, సుగుణాకర్ పటేల్, చల్ల కృష్ణ పటేల్, యూత్ ఫోర్స్ నాయకులు అఖిల్ పటేల్ ,నిఖిల్ పటేల్, సాయి చరణ్ పటేల్ , అభిషేక్ పటేల్, అనుదీప్ పటేల్ ,మనోహర్ పటేల్ ,ప్రశాంత్ పటేల్ ,మధు పటేల్, శ్రీనివాస్ పటేల్, నిఖిల్ పటేల్ ,ప్రదీప్ పటేల్ ,హరి పటేల్ చరన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి

**మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి) :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ – ఏ– ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాష అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు. సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు.



## ముత్తారం మండలంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

ముత్తారం ఏప్రిల్ ,14 (ప్రజా జ్యోతి) ఆదివారం రోజు ముత్తారం మండలంలో అన్ని పార్టీలకు అతీతంగా ముత్తారం అడవి శ్రీరాంపూర్ దుబాయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరియు ఓడేడు గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి మాట్లాడారు భారత రాజ్యాంగ నిర్మాత డా.భీమ్‌రావ్ అంబేడ్కర్ జయంతిని ఏటా ఏప్రిల్ 14న నిర్వహించుకుంటున్నాం బాబాసాహెబ్ అని ముద్దుగా పిలువబడే డా.బీఆర్ అంబేడ్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లో జన్మించారు. రాంజీ మలోజీ సాక్వాల్, భీమాబాయ్‌లకు ఆయన 13వ సంతానం. రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడిగా, ఎంతో మందికి ఆదర్శప్రాయుడిగా అంబేడ్కర్ నిలిచారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నరేడ్ల రమేష్. ఎర్రవెల్లి పాపారావు, డాక్టర్ షేర్ స్వామి పూదరి మహేందర్ దాసరి దామోదర్ దాసరి రవీందర్ శ్రీపతి జగన్ దేవేందర్ సార్. అనంతుల రవీందర్ ఇందారపు లక్షి పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 14:అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్, పాంప్లెట్స్, స్టికర్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.అగ్నిమాపక అఖిలభారత వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలలో ప్రతి రోజు ఒక ప్రజా సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారని, ప్రజలను అప్రమత్తం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 15న జిల్లాలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రజా సంచార ప్రదేశాలు, ఏప్రిల్ 16న అపార్ట్మెంట్స్ నందు, ఏప్రిల్ 17న ఆసుపత్రులు, ఏప్రిల్ 18న పెట్రోల్ బంక్స్, గ్యాస్ సిలిండర్ గోదాములు, ఏప్రిల్ 19న వాణిజ్య ప్రదేశాలు మల్టీప్లెక్స్, సినిమా థియేటర్స్, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్ లలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20న ఫైర్ స్టేషన్ లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు పెద్దపెల్లి అగ్నిమాపక కార్యాలయంలో 1944వ సంవత్సరంలో ఏప్రిల్ 14న ముంబైలో ఒక భారీ నౌకకు అగ్నిప్రమాదం సంభవించి, అగ్ని ప్రమాదం నివారించే సమయంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని వారి యొక్క ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ అగ్నిమాపక జెండా సగం వరకు ఎగరవేసి, 2 నిమిషాల పాటు మౌనం పాటిస్తూ వారికి జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మ్యాన్ ఎం.డి. సిరాజుద్దీన్, డ్రైవర్ ఆపరేటర్ పి.చంద్రయ్య, అగ్నిమాపక సిబ్బంది కే. శ్రీనివాస్, పి.నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ – 14: విశ్వ మానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.